TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 45 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.08.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగియడంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగియడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తొమ్మిది రోజులపాటు భక్తులు గణ నాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలుచేసి ఘన వీడ్కోలు పలికారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, అత్యంత భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర ప్రశాంతంగా సాగడంలో అహర్నిశలు పనిచేసిన పోలీసు, రెవెన్యూ, విద్యుత్, రవాణా, మున్సిపల్, పంచాయతీ రాజ్ పారిశుద్ధ్య, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి, ఉత్సవ కమిటీల సభ్యులు, మండపాల నిర్వాహకులు, క్రేన్ ఆపరేటర్లు, భక్తులు అందరికీ ముఖ్యమంత్రి గారు అభినందనలు తెలిపారు.

హైదరాబాద్ నగరంలో లక్షలాది విగ్రహాలు క్రమపద్ధతిలో నిర్దేశిత సమయానికి ట్యాంక్‌బండ్‌తో సహా మిగతా అన్ని ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమం సాఫీగా, ప్రశాంతంగా సాగడానికి సహకరించిన ప్రజలందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## మహేష్ ఆత్మహత్య..ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే:కేటీఆర్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఐదునెలలుగా జీతాలు అందక ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుడు మహేష్ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే. కార్మికులకు కనీసం నెలనెలా జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిని తెచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ములుగు నియోజకవర్గంలో జరిగిన ఈ దారుణ ఘటనకు మంత్రి సీతక్కతోపాటు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యులన్నారు.

ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, నెలల తరబడి పెండింగ్ పెడితే పేద కార్మికులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి, మంత్రి సమాధానం చెప్పాలని మండిపడ్డారు.మృతుని కుటుంబానికి వెంటనే 50 లక్షల రుపాయల ఎక్స్ గ్రేషియాతోపాటు.. అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ పక్షాన బాధితుని కుటుంబంతోపాటు, జీతాలు అందని కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం





శంషాబాద్ :అమృత్ తెలంగాణ: 'నా 20 ఏండ్ల రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. నేనేమిటో.. నా క్యారెక్టర్ ఏంటో ప్రజలకు తెలుసు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాపై చేసిన ఆరోపణలు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్న' అంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. లండన్ నుంచి శనివారం హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న హరీశ్‌రావుకు అభిమానులు, పలువురు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల హరీశ్‌రావుపై చేసిన ఆరోపణల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై కవిత ఏ ఉద్దేశంతో మాట్లాడుతున్నారో తెలియదని అన్నారు. ఆమె మాట్లాడిన మాటలపై కౌంటర్ ఇవ్వదల్చుకోలేదని, విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. రైతులు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ కేసీఆర్ సీఎంగా రావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజల తరఫున పోరాడి పార్టీని అధికారంలోకి తెస్తామని చెప్పారు.

## దేశానికే ఆదర్శం తెలంగాణ ప్రభుత్వం



కామారెడ్డి : అమృత్ తెలంగాణ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈనెల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లరేషన్ సభను ఏర్పాటు చేసేందుకు ఆదివారం జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సన్నాక సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లో ప్రధానమైన బీసీ డిక్లరేషన్ పై అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. ఆ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ ఉందన్నారు. కేంద్రం బిల్లును పెండింగ్ లో పెట్టిన దానిని అసెంబ్లీలో తీర్మాణం ప్రకారం అమలు చేసి తీరుతామని అన్నారు. కేంద్రం బీసీలపట్ల ఉన్న వివక్షతను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి బీసీ డిక్లరేషన్ పై వివరణ ఇచ్చి ఈ నెల 15న నిర్వహించే బిసి డిక్లరేషన్ సమావేశానికి లక్షకు పైగా ప్రజలు అచ్చే విధంగా చూడాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేయగానే బిజెపి నాయకులకు ఏం మాట్లాడాలో తెలియకుండా పోయింది అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కి మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు, నేను నాకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా బయట రోడ్డుపై తిరుగుతాను నువ్వు కూడా తిరగాలని అన్నారు. మేము ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని పేర్కొన్నారు. మేము ఓట్లు అడగడానికి వెళితే దేవుళ్ళ పేరు చెప్పమని, మేము చేసిన అభివృద్ధి ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అడుగుతామన్నారు. కామారెడ్డి వేదికగా ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేస్తున్నామని అందుకే లక్ష మందితో సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలతో పాటు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, సిద్ధ రామయ్యలు హాజరు అవుతారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలోనే బీసీలకు రిజర్వేషన్ అమలు చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిరూపించుకుంటుందన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఒక నిజాయితీ నిబద్ధతతో గల పార్టీ అని ఆ పార్టీ ఒక నిర్ణయం తీసుకుంటే అందులో ఎవరైనా ఆ నిర్ణయాన్ని సమర్థించడం జరుగుతుందని బిసి డిక్లరేషన్ పై కాంగ్రెస్ పార్టీలో ఉన్న రెడ్డి, బ్రాహ్మణ, ఎస్టి, మైనారిటీ తదితర నాయకులు బీసీ డిక్లరేషన్కు కట్టుబడి ఉన్నారన్నారు. బండి సంజయ్ ఒక బీసీ అయి ఉండి బిసి రిజర్వేషన్ క అడ్డుపడుతున్నాడన్నారు. అనంతరం ఈ సమావేశానికి హాజరైన మంత్రులు కొండా సురేఖ, శ్రీహరి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, జహీరాబాద్ ఎంపీ ఎంపీ సురేష్ షెట్కార్, నిజాంబాద్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తదితరులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును ఆపాలని అటు బిజెపి, ఇటు బిఆర్ఎస్ పార్టీలు కృషి చేస్తున్నాయని, వారిద్దరికీ బుద్ధి చెప్పాలంటే బీసీ డిక్లరేషన్ సభ విజయవంతం కావాలన్నారు.

## వరంగల్‌లో భారీ వర్షం..వరదలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సులు




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: వరంగల్‌లో ఈ ఉదయం కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. నగరంలోని రైల్వే అండర్ బ్రిడ్జి కిందకు భారీగా వరద నీరు చేరడంతో ఆ మార్గంలో వెళ్తున్న రెండు ఆర్టీసీ బస్సులు పూర్తిగా చిక్కుకుపోయాయి. బస్సుల్లో ఉన్న సుమారు వంద మంది ప్రయాణికులు ప్రాణభయంతో ఆర్తనాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రిస్థితిని గమనించిన స్థానికులు తక్షణమే మిల్స్ కాలనీ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహకారంతో ఒక పెద్ద తాడును బస్సుల వద్దకు చేరవేసి, దాని సాయంతో ప్రయాణికులను ఒక్కొక్కరిగా సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. సుమారు వంద మందిని కాపాడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## కవిత విషయం ఎవరూ మాట్లాడొద్దు

మర్కుక్ :అమృత్ తెలంగాణ: పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కల్వకుంట్ల కవిత గురించి బీఆర్ఎస్ నేతలు ఎవరూ బహిరంగంగా మాట్లాడొద్దని ఆపార్టీ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖరరావు హెచ్చరించారు. ఆమె చేసే విమర్శల్ని పట్టించుకోనట్టే ఉండాలని చెప్పారు. శనివారం మెదక్ జిల్లా మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లిలోలోని ఫాంహౌజ్‌లో కేసీఆర్‌ను ఆపార్టీ నేతలు కే తారకరామారావు, హరీశ్‌రావుతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిశారు. పార్టీ నేతలు త్వరలో జరగనున్న జుబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా కేసీఆర్ వారికి సూచించినట్టు సమాచారం. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఉప ఎన్నికలో అభ్యర్థిగా ఎవరిని నిలబెడితే విజయం సాధిస్తామనే అంశాలపైనే ప్రధానంగా చర్చించారని తెలిసింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, చింతాప్రభాకర్, కె.సంజరు, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, రవీందర్‌రావు, శంభీపూర్ రాజు, ఎస్సీ, ఎస్టీ, కమిషన్ మాజీ చైర్మెన్ ఎర్రోల్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఎర్ర సముద్రంలో తెగిన కేబుల్స్.. పలు దేశాలకు ఇంటర్నెట్ సేవల్లో అంతరాయం



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఎర్ర సముద్రంలో కేబుల్స్ తెగిపోవడంతో పాకిస్థాన్ సహా మధ్య ప్రాచ్య దేశాల్లో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడింది. పాకిస్థాన్, యూఏఈ దేశాల్లో ఇంటర్నెట్ వేగం మందగించిందని ప్రముఖ వాచ్ డాగ్ ఆర్గనైజేషన్ నెట్ బ్లాక్స్ ఓ ప్రకటనలో వెల్లడించింది. జెడ్డా సమీపంలో కేబుల్స్ కట్ అయినట్లు పేర్కొంది. అయితే, సముద్రం అడుగున్న ఉన్న ఈ కేబుల్స్ ఎలా తెగాయనే దానిపై స్పష్టత లేదని నిపుణులు చెబుతున్నారు. మరొక వాదన ప్రకారం.. హౌతీ రెబెల్స్ ఉద్దేశపూర్వకంగానే దాడులు జరిపి కేబుల్స్ కట్ చేశారనే ప్రచారం జరుగుతోంది. యెమెన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న హౌతీ రెబెల్స్ గతంలో ఇజ్రాయెల్ కు హెచ్చరికలు జారీ చేశారు. గాజాలోని హమాస్ తీవ్రవాదులపై దాడులు ఆపాలని వార్నింగ్ ఇచ్చారు. ఈమేరకు ఇజ్రాయెల్ పై ఒత్తిడి పెంచేందుకే హౌతీ రెబెల్స్ ఎర్ర సముద్రంలో కేబుల్స్ కట్ చేసి ఉండొచ్చనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఇలాగే ఇంటర్నెట్ కేబుల్స్ కట్ చేశారని ఆరోపణలు రాగా హౌతీ రెబెల్స్ ఖండించారు. తాజా ఘటనపై మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. సౌదీ, యూఏఈ, పాకిస్థాన్ సహా పలు దేశాల్లో ఇంటర్నెట్ వినియోగదారులు సమస్యను ఎదుర్కొంటున్నట్లు సమాచారం.

## నగరంలో మూడురోజుల పాటు నీటి సరఫరా బంద్




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: హైదరాబాద్ జలమండలి ఈనెల 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 11వ తేదీ ఉదయం 6 గంటల వరకు నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ప్రకటించింది. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్-1 కింద 900 మిల్లీమీటర్ల వ్యాసం గల వాల్వుల మార్పిడి పనులు చేపడుతున్న కారణంగా ఈ సమస్య తలెత్తనుంది. అదనంగా, ముర్మూర్, మల్లారం, కొండపాక పంపింగ్ స్టేషన్లలో మరమ్మతులు కూడా జరుగనున్నాయి.

ప్రభావిత ప్రాంతాలు

డివిజన్ 6: ఎస్.ఆర్.నగర్, సనత్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ, బంజారాహిల్స్, సోమజిగూడ, ఫతేనగర్, జూబ్లీహిల్స్ మరియు పరిసరాలు

డివిజన్ 7: లాలాపేట్, తార్నాకా కొంత భాగం

డివిజన్ 9: కుకట్‌పల్లి, భాగ్యనగర్, మోతీనగర్, కెపిహెచ్‌బి, బాలాజీనగర్

డివిజన్ 12: చింతల్, సుచిత్ర, షాపూర్‌నగర్, సూరారం, గజులరామారం, జగద్గిరిగుట్ట

డివిజన్ 8: అల్వాల్, మాచ్చబోలారం, యాప్రాల్, గౌతమ్‌నగర్, మౌలాలి రిజర్వాయర్ పరిసరాలు

డివిజన్ 14 (కాప్రా): చర్లపల్లి, రాధికా, కైలాసగిరి, మల్లాపూర్

డివిజన్ 15: కొండాపూర్, మాధాపూర్, గచ్చిబౌలి, నల్లగండ్ల కొంతభాగం

డివిజన్ 17: హఫీజ్‌పేట్, మియాపూర్

డివిజన్ 19: పోచారం

డివిజన్ 21: కొంపల్లి, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం, అయ్యప్పకాలనీ

డివిజన్ 22: నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, గండిమైసమ్మ, బోల్లారం, తెల్లాపూర్

## నెల 8న ఆదిలాబాద్ కలెక్టరేట్ ముందు జరిగేమహాధర్న కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## పెన్షన్లు పెంచుతామని చెప్పి మాట తప్పి మోసగిస్తున్న కాంగ్రెస్ సర్కార్ తో ఇక ప్రత్యక్ష యుద్ధమే

### కార్తీక్ మాదిగ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిన వెంటనే వృద్ధుల పెన్షన్ 200 నుండి 4000 వరకు పెంచుతామని వికలాంగుల పెన్షన్లు 426,000 పెంచుతామని చెప్పి నేటికీ 20 నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఆధారపడి బతికేటువంటి ప్రజలను కాంగ్రెస్ సర్కారు మోసం చేస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి సందేకార్తీక్ మరియు ఆగ్రహం వ్యక్తం చేశారు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రణదివ్య నగర్ లో వృద్ధులు వితంతువులు వికలాంగులతో మరియు నూతనంగా పెన్షన్ అర్హులతో సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పెన్షన్ల పెంపు సాధనకై రేపు రాష్ట్ర వ్యాప్తంగా జరుగు అన్ని కలెక్టరేట్ల మహాధర్నాలో భాగంగా ఆదిలాబాద్ కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాకు ప్రతి డివిజన్ నుండి ప్రతి గ్రామం మండలం నుండి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు బీడీ కార్మికులు అందరూ కూడా పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు పక్క రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే భర్త చనిపోయిన అటువంటి వాళ్లకు వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్ అలాగే వికలాంగులకు 6000 రూపాయలు కండరాల చిన్నతతో బాధపడుతూ మంచానికి పరిమితమైన వారికి 15 వేల రూపాయలు ఇస్తుందని గుర్తు చేశారు కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఓట్ల కోసం పెన్షన్ దారులకు హామీ ఇచ్చి గద్దెనెక్కినాక వారి హామీలను విస్మరించడం చాలా దుర్మార్గమైనటువంటి విషయమని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేదాకా పెన్షన్ పెంచదాక ఈ పోరాటాన్ని విరమించేది లేదని హెచ్చరించారు కార్యక్రమంలో ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు నాందేవ్ , చేయూత హక్కుల పోరాట సమితి, నాయకులు పుల్లూరీ రాజన్న, పుంద్రు రమేష్, అశోక్ పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 16న హిందీ పర్వ్- 2025. ఘనంగా నిర్వహిద్దాం.

### హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే...




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జాతీయ భాష హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగే హిందీ పక్షోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 16న మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి "హిందీ పర్వ్- 2025" నిర్వహిస్తున్నట్లు హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే తెలిపారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ లోగల పూలే గెస్ట్ హౌస్ లో కార్యవర్గ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా హిందీ దినోత్సవాన్ని హిందీ పర్వ్- 2025 గా నామకరణం చేసి ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకి ఉపన్యాస, వ్యాసరచన, వక్తృత్వ పాటల నృత్య పోటీలు ఉంటాయని ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులు తప్పక పాల్గొని జాతీయ భాష హిందీ గౌరవాన్ని మరింత పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు. అలాగే ఈ సంవత్సరం జిల్లా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన హిందీ ఉపాధ్యాయులకి మరియు హిందీ సాహిత్య సేవ చేసిన విశిష్ట వ్యక్తులకి ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు జిల్లా స్థాయి అధికారులు రాజకీయ నాయకులు సామాజిక కార్యకర్తలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలే కార్యవర్గ సభ్యులు జావేద్ అలీ, సాంబన్న శేండే, భాస్కర్ ప్రధాన్, సాయి ప్రధాన్, జనార్ధన్ గులే , వనిత చౌదరి, చంద్రశేఖర్ అంబేకర్, ఉద్దవ్ కుర్ సంగే, కల్పన పెట్కులే తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ జీ లో కాంగ్రెస్ మహిళ కార్యవర్గ సమావేశం...

### ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అపర్ణ, జనరల్ సెక్రెటరీ శ్రీలత రెడ్డి..... స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళ కమిటీలు చురుకుగా పనిచేయాలి.....




కాంగ్రెస్ మహిళా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మహిళ నాయకులు



సమావేశంలో పాల్గొన్న నర్సాపూర్ జి మండల మహిళ కమిటీలు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 7 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో రెడ్డి సంఘ భవనంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, ఆదేశానుసారము ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ, ఆదేశానసారము నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు భవాని, అధ్యక్షతన మహిళా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అపర్ణ, జనరల్ సెక్రటరీ శ్రీలత రెడ్డి, కర్ణ యాదవ్, ,ఫాతిమా, భోజవ్వ పలు మండలాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు ఈ సమావేశంలో భవాని, అక్కడున్న మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు సన్న బియ్యం ఉచిత విద్యుత్ ఫ్రీ బస్సు రైతు రుణమాఫీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న సందర్భంగా రాబోవు స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచులు వార్డ్ మెంబర్లు అందరు కూడా కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకోవాలని బూత్ కార్యకర్తలకు వివరించడం జరిగింది ఈ సమావేశానికి సహకరించిన నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు శ్రీ హరి రావు,కు కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ జి మండల అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు ఉ మామహేశ్వర్, ఏఎంసి డైరెక్టర్ అజీమ్, రమేష్ ,గజ్జరాం,భోజన్న . మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు మండల కమిటీలు బ్లాక్ కమిటీలు బూత్ కమిటీలు పాల్గొన్నారు

## సోయం బాపూరావు తెల్లం వెంకట్రావు జోలికి వస్తే ఖబర్దార్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా కొమరం భీం భవనంలో రాజ్ గోండు సేవ సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గోండ్ ప్రధాన్ కొలం నాయకపోడ్ తోటి అంద్ అన్ని తెగల నాయకులు సమావేశమయ్యి సుప్రీంకోర్టు లంబాడీలను తీయాలని సోయం బాపూరావు అట్లాగే తెల్లం వెంకట్రావు కేసు వేసిన సందర్భంగా రాష్ట్రాలకు కేంద్రాలకు నోటీసులు జారీ చేసింది అట్లాగే నివేదికలు వెంటనే పంపాలని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నివేదిక పంపాలని వారు సూచించారు. సోయం బాపూరావు తెల్ల వెంకటరావు పై విమర్శలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నటువంటి లంబాడి నాయకులు ఈ గొండ్వాన ప్రాంతానికి వలస వచ్చినటువంటి లంబాడీలు విద్య ఉద్యోగ నిధులు నియమాకాలు, భూములు అన్నిటినీ అక్రమంగా దోచుకుంటున్నారు కావున వారిని వెంటనే తొలగించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్నటువంటి ఆదివాసులందరూ అన్ని సంఘాలు ఉద్యమం చేయడానికి సిద్ధంకావడం జరిగింది. అని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి శాసనసభ్యులు మంత్రులు, ఎంపీలు మాజీ శాసనసభ్యులు మాజీ ఎంపీలు, అందరూ కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి లంబాడిలను ఎస్టీలు కాదు అని సుప్రీంకోర్టుకు నివేదికలు పంపాలని ఆదివాసి సమాజం తరఫున కోరుతున్నాం లేదంటే ఆదివాసి సమాజం చూస్తూ ఊరుకోదు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం జిల్లా కలెక్టర్లు ఎంఆర్ఓ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు వీరందరికీ కూడా రాజ్ గోండు సేవ సమితి తరఫున లంబాడీలకు ఎస్టీల సర్టిఫికెట్లు ఇవ్వకూడదని ఈ సందర్భంగా ప్రతి ఎంఆర్ఓ ఆఫీస్ కి కలెక్టర్లకి ఐటిటిఏ ప్రాజెక్టు అధికారులకి మెమొరండము ఇవ్వడం జరుగుతుంది. మంగం విషంరావ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షెడమాకి ఆనంద్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్రాజంగు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్సెంగా తానాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమురం శ్యామ్ రావు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పంద్రా శంకర్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు వేడమకొద్దు అదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గేడం నిరంజన్ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెశ్రమ వాసుదేవ్ ఆదిలాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు అర్క శేషారావు జిల్లా ఉపాధ్యక్షులు కడప సోనేరావు కులం సంగం మాజీ జిల్లా అధ్యక్షులు శిడం రామ్ కిషన్ అఖిలభారత వికాస్ పరిషత్ జాతి నాయకులు కుంరా ఈశ్వర్ ఆదిలాబాద్ జిల్లా పట్టణ అధ్యక్షులు ఆత్రం వెంకట్ ఉట్నూర్ మండలం అధ్యక్షులు పుర్క గజానంద్ ఉట్నూర్ డివిజన్ గౌరవ అధ్యక్షులు ఆత్రం పరుశురాం చెంచుఘాట్ సార్ మేడి గ్రామ పటేళ్లు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కరాటేలో సత్తా సాటిన జగిత్యాల విద్యార్థుల




సత్తా సాటిన విద్యార్థులు

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 07కరీంనగర్ జిల్లా రెవెన్యూ గార్డెన్‌లో జరిగిన 3వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 పోటీలలో జగిత్యాల జిల్లాకు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంకు చెందిన సాయి తేజ, రిశ్వంత్ కటాస్ విభాగంలో బంగారు పతకాలు సాధించారు. ఈ టోర్నమెంట్‌లో వివిధ జిల్లాల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, గ్రాండ్ మాస్టర్ రాజమల్లు, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ శ్రీనివాస్ వంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల డ్రాఫ్ట్ విడుదల

ఆలేరు :అమృత్ తెలంగాణ: ఆలేరు మండల పరిధిలోని 7 ఎంపీటీసీల వారిగా ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా వివరాలను ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ శనివారం విడుదల చేశారు. సెప్టెంబర్ 6,2025 నాటికి మొత్తం 21537 మంది ఓటర్లు నమోదు అయ్యారు. వీరిలో పురుషులు 10501, మహిళలు11035,ఇతరులు 01 గా ఉన్నారు.కొలనుపాక-1 ఓటర్లు 3053, కొలనుపాక-2 ఓటర్లు 3385 మంది, రాఘవపురం 2519 మంది, టంగుటూరు 3483, శారాజీపేట 2606 మంది, కొల్లూరు 3441 మంది,గొలనుకొండ 3050 మంది ఓటర్లు ఉన్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటలకు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల సమావేశాన్ని నిర్వహించ నున్నట్టు అధికారులు తెలిపారు.

## గ్రామ పాలన అధికారులను సన్మానించిన అంబెడ్కర్ యువజన సంఘ సభ్యులు,నాయకులు



సన్మానిస్తున్న నాయకులు,

మెట్ పల్లి రూరల్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 07 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో జిపిఓ లుగా నియమితులైన పుర్రె వినోద్, నేరెళ్ల సుచిత్ర లను ఆత్మకూర్ గ్రామంలో నాయకులు పుర్రె దశరథం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద, జిపిఓ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు పుర్రె దశరథం, లు మాట్లాడుతూ గ్రామంలో ఉద్యోగుల సంఖ్య పెరిగి గ్రామానికి సేవ చేసే విధంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో విద్యార్థి దశలో ఉన్న విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి ఉద్యోగులుగా అన్ని ప్రభుత్వ రంగ ఉద్యోగస్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం అంబేద్కర్ వద్ద పుర్రె దశరథం ఆధ్వర్యంలో సన్మానానంతరం వారు మాట్లాడుతూ విధులో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరికి సేవ చేసే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ఇదే స్ఫూర్తితో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాస్ , నాయకులు పసుల సుమన్ కనకట్టు రాజశేఖర్, చౌట్పెల్లి అంజయ్య పుర్రె అశోక్, పుర్రె లక్ష్మీ నర్సయ్య , రాసమొల్ల రాహుల్, నేరెళ్ళ ప్రభాకర్, నేరెళ్ళ లక్ష్మణ్, బెజ్జరపు నవీన్, గంగుల బలరాం మూర్తి , లింబద్రి , మున్నా భాయ్, ఉమ్మడి నర్సయ్య , మైస రాకేష్ , అదునాల నర్సయ్య ,లక్ష్మీ బలపతి , లింగారెడ్డి,కార్తీక్, పాలెపు సత్యనారాయణ, అంబటి ప్రవీణ్, సురేందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం..

మునుగోడు చండూరు మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన గడ్డం మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002,2003 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి చెందిన తోటి స్నేహితులు మహేష్ కుటుంబానికి 45 వేల సహాయంను అందజేసి తోటి స్నేహితుడికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉండాల్సిన మహేష్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సరస్వతి విద్యాపీఠం




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సంస్కృతీ నిలయంగా భావించే సరస్వతి శిశుమందిరాల్లో చదివే విద్యార్థులకు విద్యాపీఠం ఆధ్వర్యంలో బోధనతో పాటు బోధనేతర అంశాల్లో తర్ఫీదులనిస్తూ వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నామని సరస్వతి విద్యాపీఠం తెలంగాణ ప్రాంత శైక్షణిక్ ప్రముఖ్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్య తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలకు మెరుగులద్దేలా ఈనెల 8, 9, 10వ తేదీల్లో మూడు రోజుల పాటు రాష స్థాయి వ్యక్తిగత స్పర్ధ ఖేల్ కూద్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. పట్టణంలోని పాతహౌజింగ్ బోర్డు సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఈ పోటీల్లో వ్యక్తిగత క్రీడలైన పరుగుపందెం, హైజంప్, లాంగ్ జంప్, జావెలిన్ త్రో తదితర అంశాలుంటాయన్నారు. ఈ పోటీలకు తెలంగాణలోని 33 జిల్లాల నుంచి 450 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలియజేశారు. ఇక్కడ విజేతలైన వారికి క్షేత్రస్థాయి అందులో విజేతలకు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

## మెట్ పల్లిలో వినాయక నిమజ్జనం ప్రశాంతం.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 07 జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మెట్ పల్లిలోని వట్టి వాగులో గణేష్ నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ, తొమ్మిది రోజుల పాటు భక్తులు గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకుని ఘనంగా నిమజ్జనం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పుర ప్రముఖులకు, పట్టణ ప్రజలకు, ఆర్డీవో ఎన్ శ్రీనివాస్, ఎమ్మార్వో నీతా, డిఎస్పీ రాములు, సీఐఎస్ఐ గార్లకు ధన్యవాదాలు తెలిపారు. పోలీస్, రెవెన్యూ, విద్యుత్, రవాణా, ఫిషర్, వైద్య, ఫైర్ శాఖల అధికారులకు, విలేకరులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహకారంతో, సమన్వయంతో నిమజ్జనం జరిగిందని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.
గణపతి మండపాల నిర్వాహకుల, హిందూ సంఘాల, మిలాద్ ఉన్ నబీ ఉత్సవ కమిటీ ల ముఖ్యభూమిక.
నిర్విరాగంగా 11 రోజుల పాటు శ్రమించిన జిల్లా పోలీసు యంత్రాంగానికి అభినందనలు.
ఉట్నూర్ ఎఎస్పి తో కలిసి పెన్గంగా వద్ద నిమజ్జన ప్రక్రియ పరిశీలన.
చివరి రోజు నిర్విరామంగా పనిచేసి నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం.
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిమజ్జన ప్రక్రియ పూర్తి.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆదిలాబాద్ జిల్లాలోని గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ 11 రోజులపాటు నిద్రాహారాలు మాని విధులను నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి చేసినందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలను పూర్తి చేయడానికి జిల్లా యువత, గణపతి మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాల నాయకులు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సంస్కృతి ప్రతి ఏటా కొనసాగాలని కోరారు. అదేవిధంగా 11 రోజులపాటు 24 గంటలు శ్రమించిన పోలీసు సిబ్బంది సివిల్, రిజర్వ్, హోంగార్డ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, క్యూఆర్టి వారికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా 150 మంది ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. పూర్తిగా జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ పట్టణం, బోథ్, ఉట్నూర్, ఇచ్చోడ లాంటి ముఖ్యమైన పట్టణాలలో పూర్తిగా విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా పూర్తి అయినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. చివరి రోజు రాత్రింబవళ్లు గణపతి నవరాత్రి ఉత్సవాలలో నిర్విరామంగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గణపతి ఉత్సవాలను పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పెనుగంగ వద్ద ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీలు సి సమై జాన్ రావు, బి సురేందర్ రావు,ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తో కలిసి నిమర్జనం ప్రక్రియను వేగవంతం చేసి సిబ్బందికి సూచనలు ఇస్తూ, నిమర్జనం జిల్లాలో పూర్తి చేయడం జరిగింది.

# అనారోగ్యంతో బాధపడుతున్న రాజారెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా ముధోల్ సెప్టెంబర్ 7 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామనికి చెందిన రాజారెడ్డి,కి ఆరోగ్యం బాగా లేని విషయం తెలుసుకొని ఆదివారం వెళ్లి వారిని పరామర్శించిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి. ఆయన వెంట మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్,

పిఏసిఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, కో అప్షన్ మెంబర్ మాగ్ ధూమ్ బాయ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్,విఠల్ రెడ్డి మరియు కార్యకర్తలు పొలాస సుధాకర్ పోశెట్టి మరియు తదితరులు పాల్గొన్నారు



ఎడ్ బిడ్ లో రాజారెడ్డి,ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

# యూరియా కష్టాలు తీరేదెప్పుడో





మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 7 మల్లాపూర్ మండలం సిర్పూర్ సొసైటీకి ఈరోజు యూరియా రావడం జరిగింది ఎలాగూ యూరియా కొరత ఉందని గ్రహించిన చుట్టుప్రక్కల గ్రామాల రైతులు కూడా చేరుకొని మళ్ళీ చెప్పులు లైన్ లోపెట్టడం,కొందరైతే లైన్ లో నిలబడలేక ఖాళీ బీర్ సీసాలు,చెట్ల కొమ్మలు, అందుబాటులో ఉన్న మట్టితో నింపిన పూల మొక్కలు పెట్టడం జరిగింది . ఇంతా చేసిన ఒక్క యూరియా సంచి కూడా దొరకని రైతులు ఇస్తానన్న ఆరు గ్యారంటీలు ఎలాగో అటకెక్కినాయి

కనీసం రైతులకు సకాలంలో ఎరువులు అందించి రైతులను ఆదుకోవాలన్నారు. మా ఈ యూరియా కొరత తీరేదెప్పుడో అంటూ రైతులు వాపోయారు

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి..



కాంగ్రెస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా బాసర సెప్టెంబర్ 7 అమృత తెలంగాణ బాసర మండలంలోని కౌట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాహెబ్ రావు, ఆరోగ్యం బాగా లేని విషయం తెలుసుకొని ఆదివారం వెళ్లి వారిని పరామర్శించిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి,, వెంట మాజీ ఎంపీపీ బాబూరావు పాటిల్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం అభినందనీయం..



జన్నారం అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమని టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. ఆదివారం మధ్యాహ్నం జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మన్ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. అనంతరం మంత్రిని కలిసి శాలువాతో సన్మానించారు.ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న సి ఆర్ టి ఉపాధ్యాయుల వేతనాలు ఇవ్వాలని కోరగా సోమవారం నుండి వాళ్లకు వేతనాలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. భారీ వర్షాలతో నష్టపోయిన రహదారులకు నిధుల మంజూరు,జైనూర్ ప్రభుత్వ ఆస్పత్రిని 40 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దాలని మంత్రికి సుగుణక్క విన్నవించారు. మారుమూల గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆదివాసి గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలని సుగుణక్క కోరారు

# ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న ఆత్రం సుగుణక్క



అమృత్ తెలంగాణ జగిత్యాల ప్రతినిధి జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని ఆదివారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క-బుజంగారావు దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించారు. ఆలయ ప్రాంగణంలోకి అడుగుపెట్టిన దంపతులను ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.అంతకుముందు ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం తెలంగాణలో ప్రసిద్ధ క్షేత్రం అని, ఇక్కడ స్వామివారి దరికి వచ్చిన ప్రతి భక్తుడికి ఆత్మసంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు సద్భావన, ఐక్యతతో ముందుకు సాగేందుకు స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు.సుగుణక్క వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కన్వీనర్ సునీల్ జాదవ్, కనక వెంకటేష్, జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

# అభ్యర్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన

ఆదిలాబాద్ టౌన్ :అమృత్ తెలంగాణ: పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ లో గ్రూప్స్, ఆర్ఆర్బీ ఎస్ఎస్సి బ్యాంకింగ్ ఉచిత శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు పోక్స్ చట్టంపై, సఖి కేంద్రం కు సంబంధించిన అంశాలను మహిళ సంక్షేమ అధికారులు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివరించారు. పోక్సో చట్టం అంటే "పిల్లల లైంగిక వేధింపుల నుండి రక్షణ చట్టంమని పేర్కొన్నారు. 2012". ఈ చట్టం 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడానికి రూపొందించబడిందన్నారు. ఈ చట్టం పిల్లలపై లైంగిక దాడి, వేధింపులు, అశ్లీల చిత్రాలు, ఇతర లైంగిక నేరాలను నిరోధిస్తుంది ఇటువంటి నేరాలకు పాల్పడే వారికి కఠినమైన శిక్షలను విధిస్తుందని వివరించారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది అధ్యాపకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# వినాయక నిమర్జనంలో బాణాసంచా పేలి ఒకరి పరిస్తితి విషమం

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 07 వినాయక నిమర్జనం ఉత్సవాలు ఆనందంగా సాగుతుండగా మండలం లోని ముత్యం పేట గ్రామం లో విషాదం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముత్యం పేట గ్రామానికి చెందిన యువకుడు చిట్యాల అరవింద్ వినాయక నిమర్జనం లో టపాకాయలు కాల్చుతుండగా కొన్ని టపాకాయలు పేలక పోవడం తో పరిశీలించడానికి దగ్గరికి వెళ్ళడం తో ఒక్కసారిగా టపాకాయలు పేలడంతో యువకుడు చిట్యాల అరవింద్ తీవ్రంగా గాయపడ్డాడు. కళ్ళు, ముఖం దెబ్బతినడంతో రక్తపుమడుగులో కుప్పకూలిపోయాడు. స్థానికులు ఆందోళన చెందుతూ వెంటనే నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో వినాయక నిమర్జన వేడుకల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. టపాకాయల వాడకం నియంత్రించాలి: ప్రతి సంవత్సరం నిమర్జన సమయంలో టపాకాయలు, బాణసంచా వాడకం పెరుగుతోంది. చిన్న నిర్లక్ష్యం ప్రాణాలను తీస్తోంది. ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం తగదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, అధికారులు ముందుగానే చర్యలు తీసుకుని ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# సి ఆర్ ఓ ఐదవ వర్ధంతి వేడుకలు



పూలమాల వేస్తున్న జిల్లా అధ్యక్షులు షేక్ ఇఫ్రాన్ మరియు సి ఆర్ ఓ బృందం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సి ఆర్ ఓ వినియోగదారుల హక్కుల సంస్థలు ఆదిలాబాద్ జిల్లా బృందం 5వ వర్ధంతి వేడుకలు జాతీయ అధ్యక్షుడు నవీన్ శర్మ రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరి బాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ మరియు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు షేక్ ఇర్ఫాన్ మహిళా విభాగం అధ్యక్షురాలు టి.హేమావతి మరియు సి ఆర్ ఓ సభ్యులు.... గోలి శివ జి.మాధవ్ .పి రామకాంత్ .సునీల్ కుమార్.సమీబైగ్.షేక్ అర్షద్. షొయిబా?న్.అజ్మత్ ఖాన్.

